ధరల పతనంతో కుదేల్

- మామిడి, టమాట, వంగ, గుమ్మడి రైతులు విలవిల
- పెట్టుబడులు తిరిగిరాక అప్పులపాలవుతున్న వైనం
- ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



ధరలేక టమాటను తొలగించకుండా తోటలోనే వదిలేసిన దృశ్యం

తలుపుల : ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని సాగు చేసిన పంటలకు ధరాఘాతం తగిలింది. ధరలు దారుణంగా పడిపోవడంతో గిట్టుబాటు కాక రైతులు విలవిలలాడుతున్నారు. పెట్టుబడులు తిరిగిరాక.. వాటికోసం చేసిన అప్పుల్లో కూరుకుపోతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందడం లేదు. తలుపుల మండలంలో 4,900 ఎకరాల్లో మామిడి, 50 ఎకరాల్లో టమాట, 80 ఎకరాల్లో గుమ్మడి (స్వీట్, బూడిద), 30 ఎకరాల్లో వంకాయ సాగు చేశారు. మామిడి సాగుకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు ఖర్చు వస్తోంది. ఈసారి వాతావరణ పరిస్థితుల కారణంగా దిగుబడి సరిగా లేకపోవడం ఒక ఎత్తయితే, ఉన్న అరకొర కాయలు నాణ్యత గలవి టన్ను రూ.15 నుంచి రూ.22 వేల ధర పలుకుతోంది. రెండు, మూడో రకం కాయల సంగతి చెప్పవలసిన పనిలేదు. టమాట అయితే టన్నుకు రూ.4 వేల నుంచి రూ.5 వేలు మించడం లేదు. వంకాయలు టన్ను రూ.20 వేలు ధర లభిస్తున్నా ఇందులో పెట్టుబడి ఖర్చే 15 వేలు పోతోంది. గుమ్మడి సాగుకు ఎకరాకు రూ 40 వేల నుంచి రూ. 50 వేలు వెచ్చిస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి మార్కెట్లో అడిగే నాథులు లేరు. ముందస్తు రుతుపవనాల రాకతో వర్షాలు పడుతుండడంతో పంటలు తడిసి దెబ్బతింటున్నాయి.

గిట్టుబాటు ధర కరువు

ఈసారి ఏ పంట సాగుచేసినా గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారు. ప్రస్తుత కూటమి పాలనలో అటువంటి చర్యలేవీ తీసుకోలేదు. ఎన్నికల హామీ మేరకు అన్నదాతా సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం.. పండించిన పంటలకు గిట్టుబాటు ధర, కొనుగోళ్లు చేపట్టకపోతే క్రాప్‌హాలిడే ప్రకటించక తప్పదని రైతులు పేర్కొంటున్నారు.

పంట వదిలేశాం..



ఎకరా టమాట సాగు చేయడానికి రూ.లక్ష పైబడి ఖర్చు చేశాం. పంట బాగున్నా చేతికి వచ్చే సమయంలో రేటు పూర్తిగా తగ్గిపోయింది. 20 కిలోల బాక్స్ రూ.100 నుంచి 150 ధర పోతోంది. ఖర్చులకు కూడా రాకపోవడంతో కాయలు తొలగించకుండా తోటలో అలాగే వదిలేశాం. పెట్టుబడులు కూడా రాక అప్పులపాలయ్యాం.

– సదాశివారెడ్డి, తలుపుల


ప్రభుత్వం ఆదుకోవాలి



గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా రైతులకు పంట నష్టం వాటిల్లినప్పుడు రైతు సేవ కేంద్రాల ద్వారా వివరాలు సేకరించి.. పరిహారం అందించి ఆదుకోవాలి. లేకుంటే పెట్టుబడుల కోసం చేసిన అప్పులు భారంగా పరిణమిస్తాయి. వ్యవసాయ మనుగడ కష్టం అవుతుంది.

– శివారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు, తలుపుల

మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి



పంట చేతికి వచ్చే సమయానికి అనుకూలాన్ని బట్టి గిట్టుబాటు ధరతో ఎక్కడికక్కడ అమ్ముకునేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులు ఏ పంట సాగు చేశారో వివరాలు నమోదు చేసుకుని.. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తే బాగుంటుంది.

– ఓబులరెడ్డి, రైతు, బండ్లపల్లి, తలుపుల మండలం

క్లుప్తంగా

రికార్డులు భద్రపరచండి



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారి ఖలందర్

బత్తలపల్లి: సచివాలయాల్లో జనన, మరణ నమోదు రికార్డులను భద్రపరచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని జిల్లా గణాంకశాఖ అధికారి ఖలందర్ పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం బత్తలపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 2022–2025 వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన జనన, మరణ సర్టిఫికెట్లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు.

స్థల పరిశీలన



కొండను పరిశీలిస్తున్న సీఈఓ, అధికారులు

ధర్మవరం అర్బన్: పట్టణంలో రాక్ గార్డెన్ ఏర్పాటుకు స్థలాలు పరిశీలిస్తున్నామని ఏపీ మెడిషనల్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డు సీఈఓ చంద్రశేఖర్ తెలిపారు. అందులో భాగంగా ధర్మవరం మండలం పోతుకుంట బీసీ కాలనీ వద్దనున్న కొండను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్‌బాబుతో కలిసి కొండను సందర్శించారు. రాక్ గార్డెన్‌లో వైద్య, సుగంధ మొక్కల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నామని, ఇది ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే కాకుండా ధర్మవరం పర్యాటకానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

వేరుశనగ పంపిణీ చేయండి

ఓడీచెరువు : ఇటీవల కురుస్తున్న వర్షాలకు రైతులు పొలాలు దున్ని దుక్కి చేసుకుంటున్నారని, వెంటనే సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ చేయాలని సీపీఐ మండల అధ్యక్షుడు చలపతి డిమాండ్ చేశారు. పాసుపుస్తకానికి ఐదు బ్యాగుల విత్తన వేరుశనగతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలు, కందులు, అనుములు పంపిణీ చేయాలని తహసీల్దార్ కార్యలయంలో వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

'యోగాంధ్ర'పై సమావేశం

కదిరి అర్బన్: యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పోలప్ప పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు ఉదయం గర్ల్స్ హైస్కూల్‌లో యోగాంధ్ర కార్యక్రమంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మతో పాటు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత సేవలు

కదిరి అర్బన్: పట్టణంలోని ఎన్‌జీఓ హోంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా చేపడుతున్న ఉపాధ్యాయుల బదిలీల ఉచిత ఆన్‌లైన్ సేవలు మంగళవారంతో ముగిశాయి.

కబడ్డీ క్రీడాకారునికి ట్రిపుల్ ఐటీలో సీటు

ధర్మవరం రూరల్: నూజివీడు ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా కింద ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మొట్టమొదటి సారిగా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామానికి చెందిన పవన్ కుమార్‌కు సీటు లభించినట్లు కబడ్డీ కోచ్ పృథ్వీ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పవన్‌కుమార్ గొట్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి 491 మార్కులు సాధించాడన్నారు. ఇతడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడని తెలిపారు.

బ్రెడ్లు, పండ్ల అందజేత



కొత్తచెరువులో పండ్లు అందజేస్తున్న నాయకులు

కొత్తచెరువు: మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తచెరువు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ శ్యామ్ సుందర్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన మహిళా కార్యదర్శి మహాలక్ష్మి సూరి, వైఎస్సార్‌సిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు పాదయాత్ర వాల్మీకి శంకర, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వడ్డే నారాయణ, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, డాక్టర్స్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు హనుమంతరెడ్డి, కొత్తచెరువు ఉపసర్పంచ్ యుగంధర్ రాయల్, బీసీ సెల్ నేత ఆవుల అశోక్, మండల ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, మాజీ వైస్ సర్పంచ్ దేరంగుల వెంకటరాముడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శోదనపల్లి రామాంజినేయులు, పూజారి పెద్దన్న పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్రకుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఫణిశేఖర్, మనోహర్, గోనిగుంటపల్లి బాబు, దుబ్బ శేఖర్, వైస్ ఎంపీపీ రాజు, రాజారెడ్డి, ఆశోక్‌రెడ్డి, పూజారి పెద్దన్న, కేశవ, ఎల్లప్ప, నరేంద్రరెడ్డి, ప్రభావతి, అబ్బు, బాషా, సల్మాన్, జాకీర్, గోపాలరెడ్డి, నాగేంద్ర, మనేరి ప్రసాద్, వెంకటరామిరెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాసులు, మారుతి, సుదర్శన్, తిరుపాల్, నారాయణ స్వామి, గిరిబాబు పాల్గొన్నారు.

ప్లంబర్లకు న్యాయం చేయండి

ధర్మవరం: పట్టణంలోని 650–2 సర్వే నంబర్‌లో ప్లంబర్లకు కేటాయించిన ప్లాట్లలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టి.. అర్హులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మహేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్లంబర్స్ యూనియన్ వారు బినామీ పేర్లు పెట్టుకుని ప్లాట్లు కాజేశారని ఆరోపించారు. నిజమైన ప్లంబర్లకు న్యాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్స్ సంఘం అధ్యక్షుడు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్దన్, మహిళా సమాఖ్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలతో ఆరోగ్యం పదిలం



యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్: యోగాసనాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆర్డీఓ సువర్ణ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజలను యోగాపై చైతన్యం చేసే దిశగా మున్సిపల్, మెప్మా, డీఆర్‌డీఏ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు యోగా ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. 'యోగాంధ్ర –2025' కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తిలో విద్యాగిరి రోడ్డుపై బుధవారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు యోగా కార్యక్రమం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ విజయ కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, డ్వామా పీడీ విజయానంద్, డీఎంహెచ్ఓ ఫైరోజాబేగం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, బీసీ సంక్షేమశాఖ అధికారి నిర్మలాజ్యోతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జవాన్ ఆరోపణలు అవాస్తవం

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతు



మాట్లాడుతున్న రైతు లక్ష్మీనారాయణ

ప్రశాంతి నిలయం: తన భూమి కబ్జాకు గురైందని, న్యాయం చేయండని సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జవాన్ చేసిన ఆరోపణలు అవాస్తవమని రైతు లక్ష్మీనారాయణ ఖండించాడు. ఈ మేరకు భూ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని మంగళవారం కలెక్టర్ చేతన్‌ను కలిసి ఫిర్యాదు చేశాడు. అనంతరం వివరాలను మీడియాకు వెల్లడించాడు. గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ రాగిమేకలపల్లి రెవెన్యూ గ్రామంలో ఎల్‌పీఎం నంబర్ 72లో పది ఎకరాల పైచిలుకు భూమి తమ పూర్వీకుల నుంచి సంక్రమించినదని, జవాన్ చౌదేష్ తండ్రి, తన తండ్రి సోదరులని, అలా ఆ ఆస్తి ఉమ్మడిగా ఉందని తెలిపాడు. అయితే అందులో ఐదెకరాల భూమిని చౌదేష్ ఎవరికీ తెలియకుండా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, మిగిలిన పొలానికి హక్కుదారులమైన తమకు దారి లేకుండా చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయాడు. క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి జన్మదినం



పుట్టపర్తి కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు ప్రజాప్రతినిధులు

పుట్టపర్తి టౌన్: మాజీ ఎమ్మెల్యే దుద్దుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పుట్టపర్తిలోని వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. 19వ వార్డు ప్రశాంతి గ్రామంలో యూత్‌వింగ్ అధ్యక్షుడు సందీప్‌నాయుడు, పట్టణ వైస్ కన్వీనర్ చింతా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసిన అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, అర్బన్ కన్వీనర్ రవినాయక్, రూరల్ కన్వీనర్ ఈశ్వరయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీలరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, జిల్లా అధికార ప్రతినిధి ఫాతో సాయి, జిల్లా ట్రేడ్ యూనియన్ అధక్షులు మల్లికార్జున, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు కన్యాకుమారి, అర్బన్ మహిళా అధక్షురాలు భారతి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మాబూసాబ్, మున్సిపల్ విభాగం అధక్షులు నాగిరెడ్డి, యూత్ విభాగం అర్బన్ ఉపాధక్షులు చింతా శ్రీధర్‌రెడ్డి, భాస్కర్, మండల ఉపాధక్షులు తిరుపాల్‌నాయక్, నరేంద్రరెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, ప్రచార విభాగం అధక్షుడు గోపాల్‌రెడ్డి, మాజీ డీసీసీబి డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, అగ్రీ బోర్డు మండల మాజీ అధ్యక్షులు సూర్యనారాయణ పాల్గొన్నారు. సర్పంచ్‌లు కుళ్లాయిరెడ్డి, బాలకృష్ణ, మలిరెడ్డి, రూరల్ రైతు విభాగం అధక్షులు మారుతీరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వెంకటేష్, ఎస్టీడీ నరసింహులు, మండల ప్రధాపకార్యదర్శులు మల్లిఖార్జున నాయకులు కృష్ణారెడ్డి, దాసిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సోముశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, గోపాల్, హరికృష్ణ, బాలకృష్ణానాయక్, ఈశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.

బుక్కపట్నంలో..

పుట్టపర్తి: మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుక్కపట్నంలో ఘనంగా నిర్వహించారు. మేధావుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా అగ్రీ బోర్డు మాజీ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సర్పంచులు నాగలక్ష్మమ్మ, గోవిందరెడ్డి, రమణయ్య, గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్దన్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగారెడ్డి, మల్లేశ్, మహిళా కన్వీనర్ పుష్పలత, మైనార్టీ కన్వీనర్ రఫీ, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, ఎల్ఐసీ చంద్రశేఖర్, మండల బూత్ లెవల్ మేనేజర్ పతంజలి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలూరి ఈశ్వర్, పూలకుంట్ల నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

నల్లమాడ: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణరెడ్డి మంగళవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అనంతరం ఇటీవల నియమితులైన పార్టీ మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పొరకల రామాంజినేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆసాది గంగిశెట్టి, అగ్రిబోర్డు మాజీ చైర్మెన్ రఘునాథరెడ్డి, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు దాదిరెడ్డి గంగిరెడ్డి , సర్పంచ్‌లు బొజ్జె నాయక్, ప్రసాద్, లింగమూర్తి, ఆనంద్‌నాయక్, నాగరాజునాయుడు, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ పాల్గొన్నారు. వీరితో పాటు లీగల్ సెల్ కె. రవిచంద్రారెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, కుళ్లాయినాయక్, డి.రాజు నాయక్, అరవిందరెడ్డి, మోదీనమ్మ, చిన్నాదేవి, సీతారాం, గోపాల్‌నాయుడు, రెడ్డెప్ప, ఈరాది చెన్నప్ప, షంషీర్, సలీమ్, రవి, ప్రతాప్‌రెడ్డి, కె.చంద్రశేఖర్, రవీంద్ర, రామలింగం, నారాయణస్వామి, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, అశోక్‌యాదవ్, ఇ.జయమ్మ, రాంమోహన్, యర్ర సూరి, ఓబిరెడ్డి, చిన్న తిరుపాల్‌రెడ్డి, బాలరాజు, బడా నాగార్జునరెడ్డి, రామప్ప, సి.ఈశ్వరయ్య, ఆసాది శంకరప్ప, టి.ఆదినారాయణరెడ్డి, దాదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పక్కీరప్ప, సాతర్ల రామచంద్ర, ఎంసీ బయపరెడ్డి, ఉంట్ల లక్ష్మీపతిరెడ్డి, రమేష్‌నాయక్, రఫీ, లక్ష్మీనారాయణ, చిన్నా, దాదిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దాదిరెడ్డి శంకర్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి, మాధవరెడ్డి, ఆసాది ఆదినారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీటు బెల్టు లేకుంటే భారీ ఫైన్

బత్తలపల్లి: వాహన డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలని, లేనిపక్షంలో భారీగా జరిమానాలు విధిస్తామని ధర్మవరం రూరల్ సీఐ నీళ్ల ప్రభాకర్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో తమ సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశారు.

యువతి అదృశ్యం

కదిరి అర్బన్: కదిరి రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో ఓ యువతి అదృశ్యమైంది. ఈ నెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు మంగళవారం ఫిర్యాదు చేశారు.

సాంస్కృతిక వైభవం

ప్రశాంతి నిలయం: పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్, సేలం సత్యసాయి భక్తులు సత్యసాయి సన్నిధిలో సాంస్కృతిక వైభవం ప్రదర్శించారు. మంగళవారం ఉదయం సత్యసాయి మహాసమాధి చెంత 'సాయి మధురం' పేరుతో సంగీత కచేరి నిర్వహించారు. సాయంత్రం బాలవికాస్ చిన్నారులు శ్రీ సత్యసాయి శివ శక్తి స్వరూపం పేరుతో నాటిక ప్రదర్శించారు.

ఆంజనేయస్వామికి అభిషేకం



ఆలయంలో అభిషేకం చేస్తున్న దృశ్యం

ఓడీచెరువు : పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఓడీచెరువులోని అభయాంజనేయస్వామి ఆలయంలో అభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ కూడలిలో కేక్ కట్ చేసి, బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ లక్ష్మిరెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ళ క్రిష్టారెడ్డి, సర్పంచులు తొట్లి రంగారెడ్డి, గోవిందు, బాబా జగన్‌మోహన్ చౌదరి, ముఖ్య నాయకులు రఫీ, రమణ, వీరభద్ర, బయపరెడ్డి, అశ్వత్థరెడ్డి, రామచంద్రారెడ్డి, మధు, చింతా వెంకటేశ్, రామస్వామిరెడ్డి, వీరాంజి, శ్రీనివాసులు, మోహన్ నాయక్, అంజినప్ప, రామాంజి, భాస్కర్‌రెడ్డి, కుర్లి రంగారెడ్డి, రమణ, ఎల్లేశ్వర్, ఆదినారాయణ, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు .

రిజిస్ట్రేషన్ చేసుకోండి

ధర్మవరం రూరల్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025–26)కి సంబంధించి డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీఏఓ శివ శంకర్ రైతులకు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు వంద శాతం సబ్సిడీతో, బీసీ, ఓసీ రైతులకు 10 ఎకరాల వరకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ అందిస్తామని తెలిపారు. అన్ని కులాల వారికి 50 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తామని వెల్లడించారు. కావాల్సిన రైతులు 79950 10080 నంబరులో సంప్రదించాలన్నారు.

అంకితభావంతో పనిచేయండి



అనుబంధ సంఘాల అధ్యక్షులను సన్మానించిన దృశ్యం

పుట్టపర్తి: అనుబంధ కమిటీలకు ఎంపికైన వారు వైఎస్సార్‌సీపీ పటిష్టత కోసం అంకితభావంతో పనిచేయాలని పార్టీ నేత రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రం బుక్కపట్నంలోని షాదీఖానాలో మంగళవారం జరిగిన సమావేశంలో వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు ఇటీవల నియమితులైన వారికి నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. యూత్ విభాగం మండల అధ్యక్షుడు ధర్మతేజరెడ్డి, మహిళా విభాగం పుష్పలత, రైతు విభాగం వేణుగోపాల్‌రెడ్డి, బీసీ సెల్ విభాగం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ విభాగం నీలూరి ఈశ్వర్, ఎస్టీ సెల్ విభాగం సురేష్‌నాయక్, మైనార్టీ సెల్ విభాగం మహమ్మద్ రఫీ, క్రిస్టియన్ మైనార్టీ విభాగం జోజిరెడ్డి, స్టూడెంట్ విభాగం ప్రవీణ్, పంచాయతీ రాజ్ వింగ్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌టీఐ విభాగం మాల్యవంతం మారుతి, వలంటీర్ విభాగం రామాంజనేయులు, వీవర్స్ విభాగం మల్లికార్జున సన్మానం అందుకున్నారు. అలాగే వాణిజ్య విభాగం కేశవ, వైఎస్సార్ టీయూసీ ఎం.చింతల్‌రెడ్డి, అంగన్‌వాడీ విభాగం సుభాషిణి, కల్చరల్ విభాగం లక్ష్మన్న, సోషల్ మీడియా విభాగం జనార్దన్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం నారాయణస్వామి, పబ్లిక్ రిలేషన్ విభాగం రవీందర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రీ బోర్డు మాజీ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, మండల ఉపాధ్యక్షులు రంగారెడ్డి, మల్లేశ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు

కదిరి అర్బన్: నియోజకవర్గ వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బాబ్జాన్, విజయ్‌కుమార్, అఖిల్ తదితరులు ధ్వజమెత్తారు. మంగళవారం కదిరిలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. కదిరిలో అడ్మిషన్ల కోసం విచ్చలవిడిగా మాస్ క్యాంపెయిన్ చేస్తూ టెక్నో, ఈ టెక్నో, ఒలింపియాడ్, జేఈఈ మెయిన్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

క్రీడలూ ముఖ్యమే

ధర్మవరం అర్బన్: చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని గ్రంథాలయ అధికారి అంజలీ సౌభాగ్యవతి తెలిపారు. పట్టణంలోని జగ్జీవన్ రామ్ నగర్‌లోనున్న గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు చెస్, క్యారమ్స్ తదితర క్రీడలపై శిక్షణనిచ్చారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణనాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పాలు, పండ్ల పంపిణీ



పాలు, పండ్లు పంచుతున్న నాయకులు

అమడగూరు: మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప ఆధ్వర్యంలో అమడగూరులోని బస్టాండు వద్దనున్న వైఎస్సార్ విగ్రహం ఎదురుగా కేక్ కట్ చేశారు. అనంతరం గాజులపల్లి సమీపంలోని శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమంలోని 30 మందికి పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల, అనుబంధ కమిటీల నాయకులు శేషురెడ్డి, మాజీ జెడ్పీటీసీ పురుషోత్తమరెడ్డి, శివశంకర్‌రెడ్డి, గంగులమ్మ, నాగరాజు, నక్కలచిన్నప్ప, సూర్యనారాయణ రెడ్డి, మధుసూదన్‌రాజు, హరినాథరెడ్డి, యశ్‌పాల్, రమేష్, మోహన్‌రెడ్డి, సిభక్తుల్లా, సురేంద్రరెడ్డి, అన్వర్, ఉత్తప్ప, మీసాల నాగరాజు, శంకర, శ్రీనివాసులు, వెంకటరమణ నాయక్, ఆదినారాయణరెడ్డి, జహీర్‌బాషా, ఆదినారాయణ, సురేష్ పాల్గొన్నారు.

1న కంటివైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బెంగళూరు నేత్రజ్యోతి కంటి ఆస్పత్రి వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు. పట్టణంలోని స్వాతిక్లినిక్‌లో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటిచూపు తగ్గినవారు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ పీఆర్ఓ సి.రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ షేక్ సికిందర్, పాస్ట్ ప్రెసిడెంట్ వైకే శ్రీనివాసులు, సభ్యులు చాంద్‌బాషా, డాక్టర్ బీవీ సుబ్బారావు, ఆర్.సి.గుప్తా, కోటేశ్వరరావు, బండి నాగేంద్ర, ఓవీ ప్రసాద్, సీకే రామాంజినేయులు, కౌన్సిలర్ కేతా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్

ముదిగుబ్బ: ముదిగుబ్బ సర్కిల్, నాగిరెడ్డిపల్లిలో మంగళవారం డీఎస్పీ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో సీఐ శ్యామరావు, ఏఎస్ఐ లోకనాథ్, సిబ్బంది ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మద్యం అక్రమంగా విక్రయించే వారితో పాటు అనుమానిత నివాసాలు, రౌడీషీటర్ల ఇళ్లలో సోదాలు చేశారు.

డ్రోన్ కెమెరాలతో నిఘా

నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించాలనే ఉద్దేశంతో ఎస్పీ రత్న, డీఎస్పీ హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ శివరాముడు ఆధ్వర్యంలో మంగళవారం ముదిగుబ్బలో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెట్టారు.

బెదిరింపులపై ఫిర్యాదు

ధర్మవరం అర్బన్: ఇంటిని తాకట్టు పెట్టి తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించకుండా తమనే బెదిరిస్తున్నారని ఓ మహిళ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన మేరకు.... పట్టణంలోని గీతానగర్‌కు చెందిన సురేష్‌నాయుడు, నాగేంద్రబాబు ఇద్దరూ కలిసి ఏడాది క్రితం చంద్రశేఖర్ అనే వ్యక్తి భార్య ఉమాదేవి పేరిట ఇంటిని తాకట్టు పెట్టి రూ.10 లక్షలు అప్పు తీసుకున్నారు. సురేష్‌నాయుడు అనే వ్యక్తి మృతి చెందగా... నాగేంద్రబాబు, అతని తల్లి రామకృష్ణమ్మ తాకట్టు పెట్టిన ఇంటిలోనే ఉంటున్నారు. ప్రస్తుతం తమకు రూ.10 లక్షలు అప్పు తిరిగివ్వకుండా, తాకట్టు పెట్టిన ఇంటిని ఖాళీ చేయకుండా... డబ్బులు అడిగితే దుర్భాషలాడుతూ మీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారని ఉమాదేవి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని సీఐ తెలిపారు.

కూష్మాండ దీపోత్సవం



ప్రత్యేక అలంకరణలో కాలభైరవస్వామి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగానున్న స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా కూష్మాండ దీపోత్సవాన్ని పూజారి ధనుంజయ ఆచారి నిర్వహించారు. పెద్దవడుగూరుకు చెందిన రామలింగ ఆచారి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.